# సింహ సేనాపతి

బుద్ధుని కాలంలో వైశాలీ రాజ్యాన్ని లిచ్ఛవీ రాజులు పాలిస్తూవుండేవాళ్లు. వీరు సూర్య వంశపురాజులు. బుద్ధుడు గూడా సిద్ధార్థుడుగా సూర్య వంశస్థులైన శాక్యరాజుల వంగడంలో పుట్టాడు. అందువల్ల వారికి, వీరికి చుట్టరికాలు అవీ అన్నీ వున్నాయి.

సిద్ధార్థుడు ఇంటిలోంచి వెళ్లి, గయలో బోధివృక్షంక్రింద సంబుద్ధియై, నూతనమైన బౌద్ధధర్మాన్ని ప్రపంచిస్తున్న రోజులు అవి. బుద్ధుడు మగధలో ధర్మప్రచారం చేసుకుంటూ, చేసుకుంటూ, పాటలీ గ్రామం మీదుగా వైశాలీ నగరాన్ని చేరుకుంటూ వుండగా, ఆయనకంటే ముందే ఆయన ఘనత, గొప్పతనం, మహిమలు అన్నీ లిచ్ఛవీ రాజకుమారులకు, ప్రజలకు వినబడుతూ వచ్చాయి. బుద్ధభగవానుడు వైశాలీ నగరాన్ని చేరుకుని, మహావనంలో వున్న కూటాగారంలో విడిదిదిగి, ధర్మప్రచారం చేయటం ప్రారంభంచేశారు. లిచ్ఛవీ రాజకుమారుల్లో పరువు ప్రతిష్ఠగలవారంతా బుద్ధుడు చెబుతున్న ఈ ధర్మాన్ని గురించే చర్చలు, మన్ననలు మొదలు పెట్టారు.

ఒకరోజున రాజసభలో ఈ ప్రసక్తివచ్చింది. ఆ సభలో ప్రతి రాకుమారుడు బుద్ధుని గుణాలను గూర్చి, బుద్ధుడు చెప్పే ధర్మం యొక్క ప్రాశస్త్యాన్ని గురించి, బుద్ధుడు నిర్వహిస్తున్న సంఘం యొక్క ప్రశస్తినిగురించి ఒకటే మెచ్చుకోవడం; మరొకమాట లేదు. ఆ సభలో కొంతమంది జైనులుగూడా వున్నారు. సింహసేనాపతి అని లిచ్ఛవీ రాజుల సేనాపతిగూడా వున్నాడు. సింహసేనాపతికి ఈమాటలు విన్న కొద్దీ ఇట్లా అనిపించింది. "నిజంగా ఈ బుద్ధుడు అర్హతుడు. నిస్సంశయంగా ఈ బుద్ధుడు సమ్యక్‌జ్ఞాని. నిశ్చయంగా ఈ బుద్ధుడు సంబుద్ధి. లేకపోతే ఇంత

గోవిందులూరి సాంబశివరావు

మంది సుప్రతిష్ఠితులయిన లిచ్ఛవీ రాజకుమారులు ఆయన్ను గూర్చి ఇంత ఇదిగా ఎందుకు సమ్ముగ్ధులవుతారు? మెచ్చుకుంటారు? అట్టి మహాపురుషుని దర్శనం చేసుకోని నా జన్మ ఎందుకు?" అని.

## 2

సింహసేనాపతి జైనుడు. జైనుల్లో నిగంఠనాథుని శిష్యుడు. జైనులకు, కొత్తగా పైకివస్తున్న బౌద్ధులకు ఆ రోజుల్లోనేకాదు, ఆ అనంతరంగూడా సరిపడినట్లు ఎచ్చటా కన్పించదు. ఎప్పుడు ఆ విషయం ఎట్లావున్నా, ఆ రోజుల్లో జైన సన్యాసులకు శాక్య పుత్రీయులైన బౌద్ధభిక్షువులకు మధ్య పచ్చగడ్డి వేస్తే మండిపోతూవుండేది. ఈ సంగతిని అంతా బాగాయెరిగిన సింహసేనాపతి ముందుగా గురువు ఆజ్ఞ పుచ్చుకు పోదామని నిగంఠనాథుని ఆశ్రమానికి వెళ్లాడు. వెళ్లి ఆయనకు నమస్కారాది మర్యాదల నెరపి "స్వామి! నేడు శ్రమణుడైన బుద్ధుణ్ణి చూట్టానికి పోవాలనుకుంటున్నాను" అన్నాడు.

గురువు నిగంఠనాథుడు విస్తుపోయాడు. "సింహా! నీవు క్రియావాదివి. బుద్ధుడు అక్రియావాది. క్రియావాదివైన నువ్వు ఏ విధంగా అక్రియావాదియైన గౌతముణ్ణి చూద్దామని పోతున్నావు? బుద్ధుడు శ్రావకులకు అందరికి అక్రియావాదాన్ని బోధిస్తున్నాడు" అన్నాడు. అయితే సింహసేనాపతికి బుద్ధుణ్ణి చూడాలన్న ఇచ్ఛ ఉరువేలంగా వుండిపోయింది. గురువుమాటను చెవిని పట్టించుకోక పోవడమూ మర్యాదగా కన్పించలేదు. అందువల్ల అప్పటికి ఆయన ఆ కోర్కెను అణుచుకున్నాడు.





# ★ సింహ సేనాపతి ★

## 3

సింహ సేనాపతి రాచకార్యం మీద రోజూ రాజసభకు పోతూ వుండాలి. స్కంధావారానికి పోయి సైన్య వ్యవహారాలను చూచుకుంటూ వుండాలి. ఇందులో ఎక్కడికి వెళ్ళినా అక్కడివారు బుద్ధుణ్ణిగూర్చి బుద్ధుని గుణాలనుగూర్చి, బుద్ధుని మహిమలను గూర్చి తప్ప మరోమాట మాట్లాడుకోవడం లేదు. రాజసభలోను సైనిక స్కంధావారాల్లోను గూడా ప్రసిద్ధులయిన రాజకుమారులు అందరి నోటివెంట బుద్ధుణ్ణి గూర్చిన ప్రశంస తప్ప మరోటి వినరావడంలేదు. ఇవి వింటున్న కొద్దీ సింహ సేనాపతిలో శాక్యఋషి గౌతముణ్ణి చూద్దామన్న వాంఛ మిక్కుటంకాజొచ్చింది. తిరిగి ఒకరోజున ఆయన జైన నిగంఠుణ్ణి దర్శించి తనలోనియిచ్ఛను వ్యక్తంచేశాడు. తిరిగి ఆయన 'నీవు' క్రియవాదివి, అక్రియవాదియైన గౌతముణ్ణి ఎట్లా చూస్తావు అని అపవారించాడు. మళ్ళీ ఆయనలో ఈ కోర్కె శాంతించింది.

శాంతించిందేగాని, ఆ కోర్కె ఈ మనస్సులో పచ్చి ఆరలేదు. రోజూ రాజసభలో స్కంధావారంలో బుద్ధుణ్ణిగూర్చి ప్రశస్తినే వింటూవుండటంవల్ల అది దినము, దినము స్థైలవేసింది. నిగంఠనాథుడు బుద్ధుణ్ణి చూడ్డానికి తన్ను అనుమతిస్తాడేమోనని సేనాపతి ఆయన్ను మూడోసారిగూడా అడిగి చూచాడు. మూడోసారి గూడా నిగంఠ జైనుడు బుద్ధుని దర్శనం అయోగ్యం అని నిషేధించాడు.

సింహ సేనాపతికి అరికాలిమంట నెత్తికి ఎక్కింది. 'అరే; ఈ గురువు నన్ను బుద్ధుణ్ణేచూడవద్దంటాడేమి?' అని కోపంవచ్చింది. ప్రసిద్ధులు, అప్రసిద్ధులు అంతాపోయి ఆయన్ను చూసివచ్చి, ఆ చూచివచ్చిన ఆనందంయొక్క స్మృతిచేతనే అంతగా ముగ్ధులై పోతూవుంటే, ఈ గురువు, తన్ను పోనీయడేమి అని ఆయనకు కోపంవచ్చింది. ఇక ఈసారి చెప్ప

టం, గిప్పటం లేదు. పోయి చూచి రావటమే అని సింహ సేనాపతి మనస్సులో నిశ్చయం చేసుకున్నాడు.

## 4

బుద్ధుణ్ణి చూట్టానికని బయలుదేరిన సేనాపతి ఏడువందల రథాలు వెంటరాగా బయలుదేరాడు. రోజు రోజల్లా ప్రయాణంచేసి, గౌతముడు విడిసివున్న ఆరామాన్ని చేరుకున్నాడు. బుద్ధుడు ఎక్కడ వున్నాడో అక్కడకు వెళ్ళి భగవానుడికి నమస్కారం చేసి, ఒక ప్రక్కగా ఆసీనుడై సంతుష్టిని పొందాడు.

బుద్ధుడు ఆయన్ను కుశల ప్రశ్నాదికాలు అడిగి, మాటను ధర్మప్రసంగంలోకి మార్చాడు. అప్పుడు సింహసేనాపతి అన్నాడు గదా: "స్వామీ, మిమ్మల్ని గురించి ఇట్టి మాటలు వింటున్నాము. శ్రమణుడైనే గౌతముడు అక్రియావాది. అక్రియను ఒక ధర్మంగా ఉపదేశిస్తున్నాడు. ఆయనదగ్గర శిష్యులెవరు చేరడం లేదు. ఇట్టిమాటలు వింటున్నాను. మరికొందరు అంటున్నారుగదా గౌతముడు అక్రియావాదాన్ని ఉపదేశించడమే కాదు ఆయనగూడా వట్టి అక్రియావాదేనని. ఇది నింద అనుకోవద్దు, విన్న మాటలు విన్నట్లు చెబుతున్నాను. మిమ్మల్ని నిందించడం నా మతంకాదు" అని.

"సింహా! నీకు నేను అక్రియావాదినని అనుమానం వున్నదా!" అని బుద్ధభగవానుడు చిరునవ్వు నవ్వాడు.

"ఆ అనుమానం తీర్చుకుండామనే గదా వచ్చింది" అన్నాడు సింహసేనాపతి.

"అవును! అనుమానం కలగడం సహజమే. నేను చెబుతున్న ధర్మంలో కొంత అక్రియగా కన్పించేదివుంది. ఇక నీకు జైనులు తోడైయెను. అందువల్ల అంతా అక్రియగానే భాసిస్తుంది" అని మెల్లగా హసించాడు బుద్ధుడు.

"అంటే మీ ధర్మంలో కొంత అక్రియగూడా వున్నదంటారు?" అని ప్రశ్నగా కన్పించకుండా సేనాపతి ప్రశ్నించాడు. భగవంతుడైన బుద్ధుడు ఇల్లాసమాధానం చెప్పాడు.

"సింహా! కాయదుశ్చరితం, వచనదుశ్చరితం, మనోదుశ్చరితం పనికిరాదంటాను. అట్లాగే అనేకమైన పాపాలను చెయ్యవద్దంటాను. మంచిపని చెయ్యకపోయినా చెడుపని చేయకుండా వూరుకోవడం మంచిదంటాహా! కాదంటావా? ఇదే అక్రియా అయితే, జైనులు చెబుతున్న క్రియావాదం కన్నా, నాయీ అక్రియావాదమే ధర్మవిహితం అని తేలడం లేదా."

"సింహా! ఇది గౌతమశ్రమణుని అక్రియావాదం. క్రియావాదం గూడా బుద్ధుని మతంలో చాలా వుంది. ఈ క్రియకోసమే ధర్మోపదేశం జరుగుతున్నది. నేను కాయసుచరితాన్ని బోధిస్తున్నాను. కాయసుచరితం అంటే అహింస, మనస్సును వ్యభిచరించకుండా పట్టుకోవడం. దొంగబుద్ధిలేకుండా వుండటం. అట్లాగే వాక్సుచరితంకావాలంటున్నాను. అంటే సత్యం చెప్పమంటున్నాను. నోరు పారవేసుకోవడం, మాటల్లోకి కాఠిన్యాన్ని రానీయడం తగదంటున్నాను. అట్లాగే మనసాసుచరితం వ్యక్తమానం కావాలంటున్నాను. అంటే లోభచింత, ద్రోహచింత మొదలైన దుష్టవిషేపాలను వదిలిపెట్టి సమ్యగ్దృష్టిని అలవరుచుకోమంటున్నాను. ఇది ఉత్తమ ధర్మంయొక్క క్రియారూపం అని చెబుతున్నాను. ఈ విధంగా గౌతముడు క్రియావాది గూడాను.

"సింహా! ఇది నువ్వు విన్నావో లేదోగాని, కొంతమంది నన్ను గురించి నాతోనే ఇట్లా అంటూవుండటంవుంది. "గౌతముడా! నీవు చెప్పే ధర్మం మమ్మల్ని ఆశ్వాసిస్తున్నట్లు వుంటుంది. దుఃఖాన్ని నివారించేది వలె వుంటుంది. నేను అట్టి విధంగా లోకాన్ని ఆశ్వాసించడం కోసమే ధర్మబోధ చేస్తున్నాను. అందువల్లనే ఇంతమంది శ్రావకులు నా ధర్మాన్ని అవలంబిస్తున్నారు.

## 5

బుద్ధుని ఈ ధర్మోపన్యాసం సింహసేనాపతిని ముగ్ధుణ్ణి చేసింది. అతని మనస్సులో ధర్మపువాసనలను గాలిలాగా వూదింది. "భగవానుడా! ఆశ్చర్యం! ఇదిగదా ధర్మంఅంటే! నన్ను మీ ఉపాసకులలో చేర్చుకోండి. తరిస్తాను" అన్నాడు.

బుద్ధభగవానుడు ఆమాటలు విని కొంచంసేపు ఆలోచనా నిమగ్నుడై అనంతరం తలను ఒకసారి పంకించి "సింహా! కొంచెం ఆలోచించి మరీ ఏదన్నా చెయ్యి; నీవంటి వూరికే సంభ్రాంతులయ్యే మనుష్యులు విషయాన్ని బాగా ఆలోచించి, తెలుసు

# ★ సింహ సేనాపతి ★

కున్నతర్వాత ఏమన్నా చెయ్యడం మంచిది." అన్నాడు.


"భగవంతుడా! మీ ధర్మ కథనం నన్ను చాలా సంతుష్టుణ్ని చేసింది. ఇక మీరుగాబట్టి ఇట్లా అంటున్నారు గాని, ఇంకో ఇంకో శ్రావకుడు ఎవరైనా, నావంటి శిష్యుడు దొరకగానే వైశాలి అంతా తిరిగి ఇదిగో! సింహసేనాపతి నాకు శిష్యుడైనాడు అని సగర్వంగా చాటి చెప్పకు నేవాడు. కాని మీరు అట్లా చెయ్యడంలేదు, అది కూడా నన్ను సంతుష్టుణ్ణి చేస్తున్నది. భగవంతుడా! నన్ను నీ ఉపాసకుణ్ణిగా స్వీకరించు. ఇదిగో రెండోసారి నిన్ను శరణు అంటున్నాను."

ఈమాట విని భగవానుడైన బుద్ధుడు ఈలా అన్నాడు:

"సింహా! చాలాకాలంనుంచి మీ యింటివారంతా, నిగంఠ జైనులను అనుసరిస్తూ వచ్చారు. నిగంఠనాథునికి మీ యిల్లు చిరకాలంనుంచి ఆశ్రయమై వుంది. ఇప్పుడు ఈ శాక్యభిక్షుని ఉపాసకుడవై అతనికి భిక్ష పెట్టనంటే, అది నాకు నచ్చదు. అట్టి కోరిక నాకువున్నదని ఎన్నడూ భావించకు. అందుచేతనే నా మాటలు విని సంభ్రాంతులై పొంగేవాళ్ళను హెచ్చరిస్తూ వుంటాను."

"భగవంతుడా! నా మనస్సు నీయందు ఎంతో ఇదిగా అభిరతం అయ్యేట్లు చేసుకుంటున్నావు! నీలోని ఈ మహాగుణం నన్ను అతి ప్రసన్నుణ్ణి చేస్తున్నది. సంతుష్టుణ్ణి పొనరుస్తున్నది. నేను వాళ్లు వీళ్లు అంటూ వుండగా విన్నానుగదా "గౌతమ శ్రమణుడు ఉపాసకులను తనకే భిక్ష వేయమని శాసిస్తాడని మరి ఇంకో ధర్మాన్ని అనుసరించే భిక్షువుకు భిక్ష వేయవద్దంటాడని. కాని ఇప్పుడు ఏమి వింటున్నాను. భగవంతుడైన బుద్ధుడు నన్ను నిగంఠజైనుణ్ణి తిరస్కరించవద్దని హెచ్చరించడం వింటున్నాను. భగవంతుడు చెప్పినదే యుక్తమనికూడా నా భావానికి తడుతున్నది. బుద్ధుడా! ఇదిగో మూడోసారి అడుగుతున్నాను.


దినదినమునకు ఇంక స్వచ్ఛమైనటువంటియు, ఇంక మనోహరమైనటువంటియునైన చర్మము




R.P. 117-50 TL

రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది

నన్ను నీ ఉపాసకునిగా స్వీకరించు. శరణు అంటున్నాను."

## 6

ఆ అనంతరం భగవంతుడు సింహసేనాపతికి ఆను పూర్వికథను చెప్పారు. దానకథ, శీలకథ, స్వర్గ కథ చెప్పారు. కామభోగాలలో వున్న దోషాన్ని వివరించారు. నిష్కామకర్మ యొక్క మహత్వ మెట్టిదో బోధించారు. మనస్సు, దాని ఆరోగ్యము అంటే ఏమిటో, అరోగ చిత్తము, మృదు చిత్తము, అనాచ్ఛాదిత చిత్తము, ఉదగ్ర చిత్తము, ప్రసన్నచిత్తము, అంటే ఏమిటో చెప్పారు. దుఃఖము, సముదయము, నిరోధము, మార్గము, ఇవి వివరించారు. ఇవన్నీ వింటూ సింహసేనాపతి కూర్చున్న ఆసనం మీద కూర్చున్నట్లే విమలుడు,ధర్మ చక్షువు, ప్రసన్నచిత్తుడు అయినాడు. అప్రయత్నంగా అతని నోటివెంట ఏదిసముదయధర్మమో, అది నిరోధధర్మంగూడాను అన్న మాటలు వచ్చాయి. సింహసేనాపతి దృష్టధర్ముడు, ప్రాప్తధర్ముడు, విహితధర్ముడు, పర్యవగాఢధర్ముడు అయినాడు. సందేహ రహితుడైనాడు. వాదంతోను, వివాదంతోను నిమిత్తంలేని చిత్తశుద్ధి ఆయనకు అప్పుడు లభ్యమైంది. విశారదత ప్రాప్తించింది. శాస్త్రయొక్క శాసనంచేత స్వతంత్రుడైనాడు.

అప్పుడు ఆయన భగవంతునితో ఈలా అన్నాడు. "భగవంతుడా మీరు సంఘసహితంగా రేపు నా ఆతిథ్యాన్ని స్వీకరించండి."

భగవంతుడు మౌనంతో ప్రార్థనను స్వీకరించారు. భగవంతుడు తన ఆతిథ్యాన్ని స్వీకరిస్తాడని తెలిసిన అనంతరం సింహ సేనాపతి ఆసనంమీదనుంచి లేచి, భగవంతునికి అభివాదనంచేసి, ప్రదక్షిణం ఆచరించి, ఇంటికి పయనమై వచ్చివేశాడు.

వచ్చినదగ్గరనుంచి రేపు భోజనానికి ఏర్పాటు ప్రారంభమైనాయి. ఒక మనిషినిపిలిచి "ఒరే! మంచి తాజామాంసం దొరుకుతుందేమో తీసుకురా"అని సింహసేనాపతి ఆజ్ఞాపించాడు. ఆ రాత్రిఅంతా అట్లా సందడిగా నడిచిపోయింది. తెల్లవారినతర్వాత, ఉత్తమ ఖాద్యాలు, భోజ్యాలతో వంట అంతా తయారైనతర్వాత ఆయన బుద్ధభగవానుడు విడిసివున్న ఆరామానికి వెళ్ళి భిక్షకు ఆహ్వానించివచ్చాడు.

## 7

అపరాహ్ణం అయింది. భగవానుడైన బుద్ధుడు చీవారాన్ని ధరించి, పాత్రపుచ్చుకొని భిక్షు సంఘసహితంగా పాదచారియై భిక్షకు కదిలివచ్చారు. సింహసేనాపతి ఆసనాలు అన్నీ ఏర్పాటుచేసి వడ్డన అంతా సిద్ధం చేయించి వేశాడు. భగవంతుడు భిక్షను స్వీకరిస్తున్నాడు.

ఏ సమయాన బుద్ధుడు సింహసేనాపతి గృహంలో భిక్ష స్వీకరిస్తున్నారో, ఆ సమయంలోనే నిగంఠజైనులు వైశాలీలో ఇంటి ఇంటికి తిరుగుతూ బుద్ధునిగూర్చి సింహసేనాపతిని గూర్చి దుష్టప్రచారం ప్రారంభంచేశారు. సింహసేనాపతి నేడు ఒక మోటపశువునుచంపి ఆ శాక్యపుత్రశ్రమణుడికి వండిపెను తున్నాడు. అట్లా ఈ సేనాపతి చేశాడని తెలిసికూడా గౌతమశ్రమణకుడు ఆ మాంసం తింటున్నాడు. అసలు గౌతముడే ఆ మాంసం వండించిపెట్టమన్నాడు అంటూ ప్రచారంచేశారు.

ఇదంతా కని, విని, ఒక వ్యక్తి నిజమే అనుకొని సింహ సేనాపతి యింటికివచ్చి "అయ్యా! మీరు ఇది విన్నారా ?" అని అడిగాడు.

"ఏమిటి ? విన్నది !"

"నిగంఠజైనులు చెబుతున్నది."

"ఏమి చెబుతున్నారేమిటి?"

"బుద్ధుడికి మీరు మోటపశువు మాంసం వండిపెట్టిస్తున్నారని!

"ఇంతేగదా !"అని సింహసేనాపతి నవ్వి వూరుకున్నాడు. ఆవచ్చిన వ్యక్తికి ఆశ్చర్యంవేసింది. ఔత్సుక్యమూ కల్గింది. ఇంతేగదా అంటే ఏమిటన్నట్లు చూచాడు.

సింహసేనాపతి ఇట్లా చెప్పాడు. "బాబూ ! ఇదంతా నీకు తెలియదు. ఈ నిగంఠజైనుడువున్నాడే ఆయన చిరకాలంనుంచీ నా దగ్గర బుద్ధుణ్ణి తిట్టడం నిందించడం ఒక పనిగా పెట్టుకున్నాడు. ఆయనకు రెండేపనులు వున్నాయి. ఒకటి బౌద్ధధర్మాన్ని నిందించడం, రెండు బౌద్ధసంఘాన్ని నిందించడం. ఆయనకు భగవంతుడయిన బుద్ధుణ్ణి అనద్వాదియని, తుచ్ఛుడని, మిథ్యావాది అని నిందించటానికి నోరు ఎట్లావస్తున్నదో తెలియకుండా వుంది. సిగ్గులేకపోతే సరి! ఇక మాంసం అంటావా, ఇది విను, మేము ప్రాణరక్షణ నిమిత్తమై గూడా ఇంకో ప్రాణాన్ని తియ్యం."

ఈ మాటలు అని సేనాపతి

(40-వ పేజీ చూడండి)

# ★ కేరమ్ బోర్డు ★

మొహం కడుక్కొని బయటకు బయలుదేరేను. నాకు గట్టిగా అనుమానం పట్టుకుంది. ఈ కుర్రవాడు ఏ అఘాయిత్యమో చేశాడేమోనని నన్ను అనుమానం పీక్కు తింటున్నది. రీడింగురూములోనూ లేడు, పరిసరాల్లోనూ లేడు. వాడికోసమని ఇప్పుడెక్కడని గాలించను!

చటుక్కున ఇంకో ఆలోచన తట్టింది. జేబులో పర్సు చూసుకున్నాను. వుంది. పర్సులో డబ్బు కూడా భద్రంగానే వుంది. ఐతే పర్సు హోల్డాలు లోపలికి తోసేసి పడుకోవడం అలవాటు. అనుమానం తోటి తిరిగి లాడ్జికి వెళ్లేను గదిలో ఖరీదైనబట్టలు, బిగ్ బెన్నూ మొదలైనవన్నీ భద్రంగానే వున్నాయి. ఈ వింత ఆలోచనకి నామీద నాకే అసహ్యంవేసింది. పాపం రవణ దొంగకాడు, దొరే!

ఆ సాయంకాలం ఉద్యోగం నుండి తిరిగివచ్చాక రవణకోసం రీడింగురూముకి వచ్చాను. ఆ రోజంతా ఆఫీసులో రవణమీదే మనస్సు. ఏరాడ కొండమీదనుంచి సముద్రంలోకి దూకుతూ వుంటే అడ్డుకొనేవారు ఎవరూ వుండరు. రీడింగురూములోకి గుండె గడ గడ లాడుతూ వెళ్ళేను. ఏ వార్త వింటానో అనే భయం.

లోపలికి వెళ్ళగానే అతి వుల్లాసంగా, నిశ్చింతంగా మైమరచి అక్కడ రవణ కేరమ్సు ఆడుతున్నాడు. పట్టరాని సంతోషం ఉబికింది. "రవణా" అని గట్టిగా అరిచాను. వాడు తలెత్తిచూస్తే జాలిగా కనబడ్డాడు.

"రండీ, పొద్దున్న మీరు నిద్రపోతున్నారు. లేపడం ఇష్టంలేక ఇంటికివెళ్ళేను. క్షమించండి" అన్నాడు. వెంటనే తలదించుకుని, చుట్టూ అతని ఆటని చూసి ఆనందిస్తున్న ప్రేక్షకులనైనా గమనించకుండా ఆటలో పూర్తిగా నిమగ్నమైపోయి స్ట్రైకరుని నిదానంగా పెట్టుకున్నాడు. కళ్ళు పైకెత్తి నావంక జూసి "ఇదిగో, మంచి రసకందాయంలో వుంది. వచ్చేస్తాను వుండండి"అని మళ్ళా పూర్తిగా ప్రపంచాన్ని మరిచిపోయాడు. ★

"ఏరా గోపీ! ఇవ్వాళ సినిమా "దేవదాసు" కదూ!"

"'దేవదాసు' కాదురా పిచ్చిపుల్లయ్య."

"(కోపంతో) ఏమంటున్నావ్!..."

"(నవ్వుతూ) 'పిచ్చిపుల్లయ్య', అంటున్నాను."

—బి. ఆనందరావు, (జయపురం.)

* * *

తల్లి: ఒరేయ్ గోపీ! నీకు ఈసారి చెల్లాయి కావాలా, తమ్ముడు కావాలా?

గోపి: నాకు చెల్లాయి, తమ్ముడూ వున్నారుగా; సోమూలాగ నాకు అక్కయ్యగాని, అన్నయ్యగాని కావాలి.

—పి. హనుమంతరావు—రాజోలు.

## సింహసేనాపతి

(35-వ పేజీ తరువాయి)

యింటిలోకి వచ్చివేశాడు. లోపల వడ్డన జోరుగా సాగుతోంది. సేనాపతి స్వయంగా భగవంతునికిఉత్తమ ఖాద్యాలను భోజ్యాలను వడ్డించి సంతర్పితుణ్ణి చేశాడు. భోజనం అయిన తర్వాత. చేతులు కాళ్లు కడుగుకొని భగవానుడు ఆశీనుడైనాడు. తక్కింగల భిక్షు సంఘం అంతా ఆయన చుట్టు చేరింది. సింహసేనాపతికూడా వేరే ఆసనంమీద కూర్చున్నాడు. భగవానుడు ధార్మికకథా కథనంతో అందర్నీ సంతర్పితులను చేశాడు.

8

ఆరామం చేరుకోనేదాకా శాక్యముని ఎవరితోను ఏమీ దారిలో మాట్లాడలేదు. ఆరామం చేరుకున్నతర్వాత ఆయన భిక్షు సంఘాన్ని సమావేశ పరిచారు. నిగంఠ జైనవృత్తాంతం ఆయన మనస్సులో ఆడుతూనేవుంది. మాంసాహారాల్ని గూర్చి వారు చేస్తున్న దుష్ప్రచారం భగవానుడికి కష్టం కల్గించింది. సమావేశమైన భిక్షు సంఘాన్ని తిలకించి ఆయన ఈలా అన్నాడు: మీకు ఆయా మాంసాలు ఇష్టం అనిచెప్పి వండించుకు తినకండి. శుద్ధ మత్స్యం యొక్క మాంసం తినడానికి మాత్రం ఆజ్ఞఇస్తున్నాను.

ఈ విధంగా సింహసేనాపతి దీక్ష బుద్ధుని ధర్మానికి ఒక కొత్త శాసనాన్ని సమకూర్చిపెట్టింది. ★